సిద్దిపేట సంగారెడ్డి మెదక్

మంగళవారం 31-3-2026 పేజీలు : 8


మెదక్, మార్చి 30 :

కలుపు నివారణకు వాడే మందు కాదది... కాలకూట విషం.. 10 మిల్లీలీటర్లు తాగినా ప్రాణాలు పోవడం ఖాయం... సకాలంలో ఆసుపత్రికి తీసుకవెళ్లినా బతికే చాన్స రెండు నుంచి ఐదు శాతమే. బతికినా లివర్, కిడ్నీ, ఊపిరితిత్తుల వ్యాధులతో ఉన్నదంతా ఊడ్చిపెట్టుకున్న తర్వాత ఒకటో, రెండో సంవత్సరాలకు చనిపోవాల్సిందే. ఇది ప్రస్తుతం రైతులు ఉపయోగిస్తున్న గడ్డి మందు పారాక్వాట్. ఈ మందును నిషేధించాలని డాక్టర్లు తమ ఇండియన మెడికల్ అసోసియేషన (ఐఎంఎ) ద్వారా పలుమార్లు ప్రభుత్వాన్ని కోరినా ఫలితం లేకుండా పోతున్నది. క్షణికావేశానికి గురైనవారు, అప్పుల బాధతోనో, కుటుంబ గొడవలు, సమస్యలతోనో ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారిలో 80 శాతం మంది ఈ గడ్డిమందుకే బలైపోతున్నారని డాక్టర్లు చెబుతున్నారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం 2022లో 2001 మంది, 2023లో 1586 మంది, 2024లో 1049 ఆత్మహత్యలకు పాల్పడగా అందులో అత్యధికులు ఈ గడ్డిమందుకే బలైపోయారు. సోమవారం తెలంగాణలో పారాక్వాట్ నిషేదిత బిల్లు అమోదం పొందింది..




# ప్రాణాలు తీస్తున్న 'పారాక్వాట్'

- గడ్డి మందు కాదు.. కాలకూట విషం - ఎక్కువ శాతం ఆత్మహత్యలకు మందే కారణం - అసెంబ్లీలో నిషేద బిల్లు పెట్టి న తెలంగాణ ప్రభుత్వం



## పేద రైతులపై రెవెన్యూ అధికారుల దౌర్జన్యం ఆపాలి

-మాందాపూర్ రైతులకు అండగా సిపిఎం ఎర్రజెండా

-2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

-పాతపట్టా పాస్ పుస్తకం పొజిషన్ లో ఉన్న ప్రతి రైతు భూమిని ఆన్లైన్లో ఎక్కించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ ప్రభుత్వానికి డిమాండ్

6 లో..

## వేసవి కాలంలో పరిశ్రమలలో అగ్ని ప్రమాదల నివారణకు చర్యలు చేపట్టాలి

- ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక-జిల్లాలో పటిష్టంగా అమలు కావాలి

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ (ప్రజాజ్యోతి) 30 మార్చి :
వేసవికాలం పరిశ్రమలలో అగ్ని ప్రమాదం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పరిశ్రమల మేనేజర్ ప్రకాష్ రావు ను పరిశ్రమల అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ...

2 లో..



# వంట గ్యాస్ సప్లై లో సివిల్ సప్లై అధికారుల నిర్లక్ష్యం

- ఎల్పిజి వంటగ్యాస్ విషయంలో సివిల్ సప్లై అధికారుల
- నిదురమత్తు వ్యాపారవేత్తలకు వత్తాసు పలుకుతున్న సంబంధిత అధికారులు
- టీజీ ఏఐసి పారిశ్రామిక వాడ ప్రాంతంలో వైన్స్ వద్ద ఎల్పిజి గ్యాస్ వాడకం
- మనోహరాబాద్ రెవెన్యూ అధికారులకు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయకపోవడం విశేషంగా మారింది

**మనోహరాబాద్, మార్చ్ 30 ( ప్రజా జ్యోతి ):**



మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని టీజీఐఐసి పారిశ్రామిక వాడలో ఉన్న వైన్ షాప్ వద్ద ఎల్పిజి గ్యాస్ వాడకం జరుగుతున్న పట్టించుకోని సివిల్ సప్లై అధికారులు. ఒకపక్క సామాన్యులకు ఎల్పిజి వంటగ్యాస్ దొరకక ఇబ్బందులు పడుతుంటే మరోపక్క వైన్స్ షాప్ ల వద్ద వ్యాపారాలకు వాడుతున్నారని పలువురు అడగగా నా ఇంటి గ్యాస్ నా ఇష్టం అంటూ బెదిరిస్తూ రెవెన్యూ అధికారులే నా ఇష్టంగా ఉన్నారని వారు బెదిరింపులకు దిగుతున్నారని పలువురు ఆరోపిస్తున్న సివిల్ సప్లై అధికారులు నిద్రపోతున్నారని పలువురు సివిల్ సప్లై అధికారులపై మండిపడుతున్నారు. సోమవారం టి జి ఐ ఐ సి పారిశ్రామిక వాడలోని ముప్పిరెడ్డిపల్లి కూడలి వద్ద వైన్ షాప్ దగ్గర ఎల్పిజి గ్యాస్ సిలిండర్ కనిపించడంతో ఇదేంది విషయం అని అడగగా ఫోటో తీయొద్దు నాది నా ఇష్టం అంటూ ఓ మహిళను అడ్డుపెట్టుకొని వైన్ షాప్ యజమాని బెదిరింపులకు దిగుతున్నాడని వారిపై వెంటనే చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ప్రజా జ్యోతితో వెల్లడించారు.

# సింగూర్ నుంచి ఘనపూర్‌కు 0.3 టీఎంసీ నీరు విడుదల చేయాలి

-రైతులను ఆదుకోవాలి

-మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మ దేవేందర్ రెడ్డి డిమాండ్

**మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 29 :**



సింగూర్ ప్రాజెక్ట్ నుండి ఘనపూర్ ఆయకట్టకు 0.3 టీఎంసీ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురా లు ఎం. పద్మ దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పాపన్నపేట మండలం చిత్రియాల గ్రామ శివారులో పంట పొలాలను పార్టీ మండల నాయకులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి సంవత్సరం రైతుల అవసరాలకు అనుగుణంగా నీటిని విడుదల చేసి రెండు పంటలు పండించే అవకాశం కల్పించారని తెలిపారు. ఘనపూర్ ఆయకట్ట పరిధిలో ఎఫ్ఎం, ఎఫ్ఎన్ కాలువల ద్వారా మూడు మండలాలకు సాగునీరు అందుతూ రైతులు పుష్కలంగా పంటలు పండించుకునే వారని చెప్పారు. పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధర ఇచ్చి రైతులను ఆదుకున్న దని గుర్తుచేశారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నీటి సమస్యలను పట్టించుకో వడం లేదని ఆమె ఆరోపించారు. ఈ సీజన్‌లో సింగూర్ నుంచి నీటిని విడుదల చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా స్పందన లేదన్నారు.రైతులకు క్రాప్ హాలిడే ప్రకటించకపోవడం, నష్టపరిహారం ఇవ్వకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. నర్సాపుర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అసెంబ్లీలో ఈ అంశాన్ని ప్రస్తావించినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. పంటలు పొట్టదశలో ఉన్నందున వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు వీరి వెంట చిత్రియల్ సర్పంచ్ సురేష్, పాపన్నపేట్ మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఏడుపాయల మాజీ చైర్మన్ బాలగౌడ్, మాజీ రైతుబంధు అధ్యక్షులు సోములు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు కొత్తపల్లి జగన్, మాజీ సర్పంచులు గురుమూర్తి గౌడ్, బద్రి.మల్లేశం శ్రీనాథ్ రావు, నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# వేసవి కాలంలో పరిశ్రమలలో అగ్ని ప్రమాదల నివారణకు చర్యలు చేపట్టాలి

-ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక-జిల్లాలో పటిష్టంగా అమలు కావాలి

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్




**మెదక్ (ప్రజాజ్యోతి) 30 మార్చి :**

వేసవికాలం పరిశ్రమలలో అగ్ని ప్రమాదం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పరిశ్రమల మేనేజర్ ప్రకాష్ రావు ను పరిశ్రమల అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ శాఖల అనుమతులను నిర్ణీత గడువు లోగా మంజూరు చేయవలసిందిగా ఆదేశించడం జరిగింది. జిల్లాస్థాయి రాయితీలను మంజూరు చేయడం జరిగింది. వేసవి కాలంలో పరిశ్రమలు ఎటువంటి అగ్నిప్రమాదాలు, ప్రమాదాలు జరగకుండా ముందస్తు నియంత్రణ చర్యలు తీసుకోవాలని కర్మాగార శాఖ అధికారులకు సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం జిల్లాలో అమలు కావాలని మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశాలు



సమర్థవంతంగా నిర్వహించా లన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కర్మాగారా అధికారులు పాల్గొన్నారు.

# మహమ్మద్ నగర్ సొసైటీలో మహాజనసభ







**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 30:** మండల పరిధిలోని మహమ్మద్ నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సోమవారం మహాజనసభ ఘనంగా నిర్వహించారు. సొసైటీ పర్సన్ ఇంచార్జ్, నర్సాపూర్ క్లస్టర్ ఆఫీసర్ రాజ్ కిరణ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రాజ్ కిరణ్ మాట్లాడుతూ మహమ్మద్ నగర్ సొసైటీ లాభాల బాటలో పయనిస్తూ రైతులకు అన్ని విధాలుగా సేవలందిస్తూ విశ్వాసాన్ని కల్పిస్తున్నదన్నారు. 2025-26 సంవత్సరానికి సంబంధించిన లావాదేవీల వివరాలను సభకు తెలియజేశారు. రబీ సీజన్‌లో మండల వ్యాప్తంగా 11 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 2,97,492 బస్తాలు, ఖరీఫ్ సీజన్‌లో 14 కేంద్రాల ద్వారా 3,43,070 బస్తాలు కొనుగోలు చేసినట్లు తెలిపారు.అలాగే సొసైటీ ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు సరఫరా చేసినట్లు పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతలో భాగంగా సొసైటీ ద్వారా కొత్తగా డ్రోన్ కొనుగోలు చేసి రైతులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అవసరమైన రైతులు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. వచ్చే రబీ సీజన్‌లో కూడా ధాన్యం కొనుగోలుకు సన్నద్ధంగా ఉన్నామని చెప్పారు. ప్రస్తుతం సొసైటీ మూడు కోట్ల రూపాయల లాభాలతో నడుస్తోందని వెల్లడించారు.తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరి కోత సమయంలో తార్పల్లిలను సిద్ధంగా ఉంచుకోవాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో దుర్గా గౌడ్, సిబ్బంది సుధాకర్, విష్ణు, అనిల్, కిషన్, సర్పంచులు బోయిని వీరయ్య, ప్రవీణ్ రెడ్డి, కుమార్, రవి యాదవ్, మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ పోచయ్య, రైతులు గోపాల్ రెడ్డి, కృష్ణ గౌడ్, వెంకన్న, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ అక్రమ అరెస్టు

**జహీరాబాద్, మార్చి 30(ప్రజా జ్యోతి న్యూస్):**




మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు గురించి అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ మాజీ సర్పంచులు చందర్ చౌహన్, చిన్నా రెడ్డి, కరుణ్ రాజ్ లను సోమవారం ఉదయం ఇంటి వద్ద అరెస్టు చేసి జహీరాబాద్ రూరల్ పోలీస్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. సందర్భంగా తట్టు నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అయ్యింది పెండింగ్ బిల్లులను ఇవ్వకుండా అక్రమ అరెస్టులు చేస్తూ ఇంకెన్నాళ్లు కాల యాపన చేస్తారు. అప్పులు చేసి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసి మూడు సంవత్సరాలు అయ్యింది. బిల్లులు ఇవ్వడం చేతకాక పోలీసులను ప్రభుత్వ అధికారులను అడ్డు పెట్టుకొని ప్రభుత్వాన్ని నడపాలని చూస్తే రాబోవు రోజుల్లో తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెప్తారని తట్టు నారాయణ మండి పడ్డారు. పెండింగ్ లో ఉన్న మాజీ సర్పంచుల బిల్లులను తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అంగన్వాడి కేంద్రాల ఆకస్మిక తనిఖీ

**-సమయపాలన పాటించాలి**

**-రైయిలాపూర్ సెక్టార్ సూపర్వైజర్ సుజాత**





**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 30:**మండల పరిధిలోని బూర్గుగడ్డ ,సదాశివ పల్లి, పాంపల్లి అంగన్వాడి కేంద్రాలను రాయిలాపూర్ సెక్టర్ సూపర్వైజర్ సుజాత సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాలలోని రికార్డులను సూపర్వైజర్ సుజాత పరిశీలించారు. కేంద్రాలకు వచ్చే చిన్నారుల ఎత్తు, బరువు లను పరీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు, ఆయాలు సమయపాలన పాటించాలన్నారు కేంద్రం రికార్డులను పెండింగ్ లేకుండా పూర్తి చేసుకోవాలన్నారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. గర్భిణీలు ,బాలింతలు పౌష్టికాహారం కేంద్రానికి వచ్చి తీసుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. కేంద్రానికి వచ్చే చిన్నారులకు ప్రీస్కూల్లో భాగంగా ఆటపాటలతో బోధించాలని అన్నారు అనంతరం కిచెన్ గార్డెన్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు భద్రావతి, యాదమ్మ, రాణి, ఆయాలు పోచమ్మ ,లక్ష్మి చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి సబ్- డివిజినల్ పోలీసు కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించిన

**ఎస్పీ పరితోష్ పంకజ్**


**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్: మార్చి-30:**సంగారెడ్డి జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ పక్కన నూతన సంగారెడ్డి ఉపవిభాగ పోలీసు కార్యాలయాన్ని సోమవారం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలకు మరింత సమర్థవంతమైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా సంగారెడ్డి ఉపవిభాగ పోలీసు నూతన కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయం సిబ్బంది కార్యకలాపాలు నిర్వహించేందుకు అనుకూలంగా ఉండటంతో పాటు ప్రజల సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తుందని, ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ అవుతాయని అన్నారు. పోలీసు శాఖలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తూ, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, డీసీఆర్బీ డిఎస్పీ సురేందర్ రెడ్డి, ఎఆర్ డిఎస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్స్ రమేష్, రాము నాయుడు, రామకృష్ణ రెడ్డి, కిరణ్ కుమార్, సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, నాగేశ్వర్ రావ్, అనిల్, సబ్-డివిజినల్ పోలీసు అధికారులు, డిఎస్పీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## అల్లాదుర్గం కేంద్రంగా కొత్త నియోజవర్గం ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి కార్యాలయంలో వినతిపత్రం

**- వినతి పత్రం అందజేసిన అల్లాదుర్గం అసెంబ్లీ సాధన సంఘం అధ్యక్షులు బ్రహ్మం**






**అల్లాదుర్గం మార్చి 30 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం.. మెదక్ జిల్లా లోని అల్లాదుర్గం కేంద్రంగా కొత్త శాసనసభ నియోజకవర్గశీ ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం న్యూఢిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయంలో అల్లాదుర్గం అసెంబ్లీ సాధన సంఘం అధ్యక్షులు కంచరి బ్రహ్మం వినతి పత్రం అందజేశారు. సందర్భంగా మాట్లాడుతూ జిల్లాల పునర్విభజనలో అల్లాదుర్గం సబ్ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు అయిందని, దీంతో పరిపాలన పరంగా ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాంతం చరిత్రత్మకంగా, ప్రముఖమైందని కాకతీయుల కాలంలో అభివృద్ధి చెందిన ఈ ప్రాంతం శిల్పకళ వైభవాన్ని ప్రతిబింబిస్తూ శీలం కోటగా ప్రసిద్ధి చెందిందన్నారు. ప్రముఖ దేవాలయాల అయిన రేణుక ఎల్లమ్మ దేవాలయం, వీరభద్ర స్వామి ఆలయం, బేతాళ స్వామి ఆలయాలు ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలుగా ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చాయని తెలిపారు. నేషనల్ హైవే 161 రహదారికి అనుకుని ఉండడం వల్ల రవాణా పరంగా ముఖ్య కేంద్రంగా ఉందని, 379 సర్వే నెంబర్లో ప్రభుత్వ భూమి విస్తారంగా ఉండటం వల్ల అభివృద్ధికి అనుకూలంగా ఉంటుందన్నారు. సబ్ డివిజన్ కేంద్రమైన అల్లాదుర్గంలో జూనియర్ సివిల్ కోర్ట్, సీఐ , పంచాయతీ రాజ్, నీటిపారుదల , ఐసిడిఎస్, ప్రభుత్వం కళాశాలల, గురుకుల పాఠశాలలు కొనసాగుతున్నాయని, భౌగోళికంగా అల్లాదుర్గం పరిసరాల మండలాలకు మధ్యలో ఉండి పరిపాలనపరంగా అనువైన ప్రదేశమని ప్రజలకు మెరుగైన సేవలు లభిస్తున్నాయన్నారు. అల్లాదుర్గం అసెంబ్లీ సాధన సంఘం ఆధ్వర్యంలో 2017 నుండి 2024 వరకు ప్రధానమంత్రి కార్యాలయం, భారత ఎన్నికల కమిషన్ కు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని అల్లాదుర్గం కేంద్రంగా, టేక్మాల్, రేగోడు, పెద్ద శంకరంపేట మండలాలను కలుపుకొని అల్లాదుర్గం కేంద్రంగా నూతన అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని, పరిపాలన సౌలభ్యం కోసం ఈ ప్రాంత అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బసవరాజ్ పటేల్ తదితరులున్నారు.

## ప్రభుత్వాల హామీలు అమలుకు నోచుకోవా

**-అసెంబ్లీ సాక్షిగా చెప్పిన మాటలు నీటి మీద మూటలేనా-గత ప్రభుత్వం లాగే ఈ ప్రభుత్వం దాటవేసే ధోరణిలో ఉంది**

**-సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సిందే -విద్యుత్ ఉద్యోగుల హక్కుల కోసం కలిసి పోరాడుదాం**

**-టివిఏఈ జెఏసి పిలుపుమేరకు జోగిపేట డివిజన్ ఎదుట ధర్నా-మద్దతు ప్రకటించిన 327, ఎచ్82 యూనియన్లు**




**అందోలు, మార్చి30, (ప్రజా జ్యోతి):** విద్యుత్ సంస్థలో రాష్ట్రవ్యాప్తంగా టీవీ ఏఈ జెఏసి ఆధ్వర్యంలో ఈ నెల 26న సమ్మె సైరన్ మోగింది. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా డివిజన్ కార్యాలయాల ఎదుట విద్యుత్ ఉద్యోగులు ధర్నాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం జోగిపేట డివిజన్ కార్యాలయం ఎదుట రాష్ట్ర విద్యుత్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు ధర్నా, వాంటా వార్పు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ధర్నాకు 327, ఎచ్ 82 యూనియన్ నాయకులు వారి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవా అంటూ ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా చెప్పిన మాటలు నీటి మీద మూటలేనా అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వాలు విభజించు పాలించు అనే విధానాలను పాటించి మనలో ఐక్యతను చదరగొడుతున్నాయని మనం ఒక్కటిగా కలిసి ఉంటే మన హక్కులు మనం సాధించుకోవచ్చని అన్నారు. ఆర్టిజన్ కార్మికులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏపీఎస్సిబి రూల్స్ వర్తింపజేయాలని, సమాన పనికి సమాన వేతనం అందజేయాలన్నారు. ఆర్టిజన్ కార్మికుల ను విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయాలని, మీటర్ రీడింగ్ వర్కర్లను.. పోల్ టు పోల్ వర్కర్లను, ఎఫ్ ఓ సి వర్కర్లను కూడా విద్యుత్ సంస్థలలో విలీనం చేసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జోగిపేట డివిజన్ విద్యుత్ కార్మికులకు ఎస్పీడీసీఎల్ కంపెనీ చైర్మన్ వెంకట్ నాయక్, 327 యూనియన్ నాయకులు లక్ష్మయ్య, మొగులయ్య, బాలరాజ్, కృష్ణ దేవరాయలు, మల్లేశం లు, ఎచ్82 ట్రాన్స్ కో యూనియన్ నాయకులు భాను ప్రకాష్ లు ఈ పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం యాజమాన్యం, ప్రభుత్వం కరెంట్ కార్మికుల కు న్యాయమైన హక్కులు ఇవ్వడంలో ఉదారతను చాటుకోవాలని కోరారు. 24 గంటలు కుటుంబాలకు దూరంగా ఉంటూ సుదూర ప్రాంతాల నుండి వచ్చి విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా పని చేస్తున్న కార్మికులకు ఏపీ ఎస్ ఈ బి రూల్స్ వర్తింప జేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం లాగే ఈ ప్రభుత్వం కూడా కాలయాపన చేస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో కార్మికులు, టీవీ జెఏసి జోగిపేట డివిజన్ అధ్యక్షులు రంజిత్, కన్వీనర్లు జోగినాథ్, రాజేందర్, ప్రధాన కార్యదర్శి మాణిక్యం, మచ్చేందర్, నాయకులు సాయిలు, పవన్, నాగరాజు, మల్లేశం, సుధాకర్, హరిక్రిష్ణ, సురేష్, వసీమ్, ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

# పేద రైతులపై రెవెన్యూ అధికారుల దౌర్జన్యం ఆపాలి

**-మాందాపూర్ రైతులకు అండగా సిపిఎం ఎర్రజెండా**

**-2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి**

**-పాతపట్టా పాస్ పుస్తకం పొజిషన్ లో ఉన్న ప్రతి రైతు భూమిని ఆన్లైన్లో ఎక్కించాలి**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ ప్రభుత్వానికి డిమాండ్**



**కొండాపూర్ ప్రజా జ్యోతిః**
మండల పరిధిలోని మాందాపూర్ గ్రామంలో కంపెనీల కోసం పేదలకు ఇచ్చిన అసైన్మెంట్ భూములను సర్వేనెం.22లో సుమారు 310ఎకరాలు ప్రభుత్వం గతంలో 50 60 సంవత్సరాల కిందట కొంతమంది రైతులకు అసైన్మెంట్ భూమిని పంపిణీ చేయడం జరిగింది అప్పటి నుంచి ఇప్పటివరకు ఆ భూమిని సాగు చేసుకుని అందులో బోర్లు వేసుకొని రెండు దపాల పంటలు తీస్తా ఉన్నారు2005 కాంగ్రెస్ ప్రభుత్వం మన్మోహన్ సింగ్ చేతుల మీదుగా ఎకరా అరెకర భూమి ప్రతి రైతుకు ఇవ్వడం జరిగింది రైతులు సర్వే చేసి మా భూమిని మాకు చూపెట్టమని ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరిగిన పట్టించుకోలేదు మరియు గత ప్రభుత్వము ధరణి తీసుకువచ్చి కొత్త బుక్కులు ఇవ్వలేరు మీ సేవ ద్వారా ఆన్లైన్లో అప్లికేషన్లు పెట్టుకొని గత కలెక్టర్కు ఎమ్మార్వోలకు ఆర్డీవోలకు వినత్ పత్రాలు ఇవ్వడం జరిగింది అయినా ప్రభుత్వము ఎటువంటి చర్య తీసుకోకుండా ఇప్పుడు అట్టి భూమిని కంపెనీల పేరుతో లాక్కోవడము సరి అయింది కాదన్నారు 2ఒకవేళ భూమిని తీసుకోవాల్సి వస్తే 2013 చట్ట ప్రకారం భూమికి భూమి చెట్టుకు చెట్టు ప్రతి కుటుంబానికి గవర్నమెంట్ జాబు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు భూమి ఇచ్చింది . ఈరోజు గ్రామానికి తాసిల్దార్ డిప్యూటీ తాసిల్దార్ రెవెన్యూ అధికారులు రావడం జరిగింది.. రైతులు బలవంతంగా మా భూములు తీసుకోవద్దని నినదించడంతో అధికారులు వెనుదిరిగినారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కే రాజయ్య కమిటీ సభ్యులు బాబురావు నాయకులు సందీప్ వార్డ్ మెంబర్ సంజీవులు సిద్దయ్య రైతులు శివరాములు మల్లయ్య యాదయ్య దుర్గయ్య విజయరావు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# అడవి పందుల బెడద నుంచి పంటలకు రక్షణ కోసం వినూత్న చర్యలు

**- పాత చీరలను కంచెలుగా కట్టి మొక్కజొన్న, కొరగాయల పంటలను కాపాడుతున్న రైతులు**



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మార్చి 30:**
అడవి పందుల బారి నుంచి పంటలను రక్షించుకునేందుకు రైతులు వినూత్న పద్ధతులను అవలంబిస్తున్నారు. ముఖ్యంగా మొక్కజొన్న, కొరగాయలు వంటి పంటలకు భారీగా నష్టం జరుగుతున్న నేపథ్యంలో, రైతులు తమ స్థాయిలో తక్కువ ఖర్చుతో పరిష్కారాలను అన్వేషిస్తున్నారు. ఈ క్రమంలో పాత చీరలను కంచెలకు కట్టి పొలాల చుట్టూ ఏర్పాటు చేసి పంటలను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. గాలిలో చీరలు ఎగురుతూ ఉండటం వల్ల వాటి కదలికలు మరియు శబ్దం జంతువులను భయపెడుతాయని రైతులు చెబుతున్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో అడవి పందులు ఎక్కువగా పొలాల్లోకి చొరబడుతున్నందున,ఈపద్ధతికొంతవరకుఉపయోగపడుతోందని అంటున్నారు. కొంతమంది రైతులు చీరలతో పాటు ప్లాస్టిక్ కవర్లు, పాత టేప్ రికార్డర్ల శబ్దాలు, వెలుగులు కూడా ఉపయోగించి జంతువులను దూరంగా ఉంచే ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఈ విధానం పూర్తిస్థాయిలో ఫలితాలను ఇవ్వడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతకాలం తర్వాత అడవి పందులు ఈ మార్పులకు అలవాటు పడిపోతున్నాయని, మళ్లీ పొలాల్లోకి ప్రవేశించి పంటలను నాశనం చేస్తున్నాయని చెబుతున్నారు. దీంతో రైతులు రాత్రింబవళ్లు కాపలా కాయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అడవి ప్రాంతాలకు సమీపంలోని గ్రామాల్లో ఈ సమస్య మరింత తీవ్రమైంది. పంటల నష్టంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని సందర్భాల్లో అప్పులు చేసి సాగు చేసిన పంటలు పూర్తిగా నాశనం కావడంతో రైతులు నిరాశలో ఉన్నారు. రైతులు స్వయంగా చేపడుతున్న ఈ వినూత్న చర్యలు వారి ఆత్మస్థైర్యానికి నిదర్శనంగా నిలుస్తున్నప్పటికీ, ప్రభుత్వ సహకారం లేకుండా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధ్యం కాదని స్పష్టమవుతోంది.

# ఐపీఎల్ నేపథ్యంలో బెట్టింగ్‌పై ఎస్సై చైతన్య కిరణ్ హెచ్చరిక

**రాయికోడ్ మార్చ్ 30 (ప్రజా జ్యోతి)ః**
ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్‌ల నేపథ్యంలో అక్రమ బెట్టింగ్ కార్యకలాపాలు పెరుగుతున్నాయని స్థానిక ఎస్సై చైతన్య కిరణ్ తెలిపారు. ఈ బెట్టింగ్ వ్యవస్థ సమాజానికి ప్రమాదకరమైందని, దీనిని అరికట్టేందుకు అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.తక్షణ లాభాల ఆశతో యువత బెట్టింగ్ వైపు ఆకర్షితులవడం ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. బెట్టింగ్ వ్యసనం కారణంగా అనేక కుటుంబాలు ఆర్థికంగా కుదేలవుతున్నాయని, కొందరు యువకులు అప్పుల బారిన పడి తీవ్రమైన నిర్ణయాలు తీసుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు.ముఖ్యంగా ఐపీఎల్ సీజన్ సమయంలో మొబైల్




యాప్‌లు, సోషల్ మీడియా వేదికల ద్వారా బెట్టింగ్‌ను ప్రోత్సహిస్తున్న ముఠాలు యువతను తప్పుదారి పట్టిస్తున్నాయని హెచ్చరించారు.తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అనుమానాస్పద ఆన్‌లైన్ లావాదేవీలను గమనించాలని సూచించారు. యువత కూడా సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశకు లోనుకాకుండా, తమ భవిష్యత్తుపై దృష్టి సారించాలని ఎస్సై చైతన్య కిరణ్ సూచించారు.

# బెట్టింగ్ భూతాన్ని తరిమికొట్టుదాం: డాక్టర్ డిగ్గే బాబు పిలుపు



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మార్చి 30:**ప్రస్తుతం కొనసాగుతున్న ఐపీఎల్ మ్యాచ్‌ల నేపథ్యంలో అక్రమ బెట్టింగ్ కార్యకలాపాలు పెరుగుతున్నాయని, ఈ బెట్టింగ్ భూతాన్ని సమాజం మొత్తం కలిసి తరిమికొట్టాలని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తక్షణ లాభాల ఆశతో యువత బెట్టింగ్ వైపు ఆకర్షితులవడం ఆందోళనకరమని అన్నారు. బెట్టింగ్ వ్యసనం వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా కుదేలవుతున్నాయని, కొందరు యువకులు అప్పుల బారిన పడి తీవ్ర నిర్ణయాలు తీసుకునే పరిస్థితి వస్తోందని తెలిపారు. ముఖ్యంగా ఐపీఎల్ సీజన్ సమయంలో మొబైల్ యాప్‌లు, సోషల్ మీడియా వేదికల ద్వారా బెట్టింగ్‌ను ప్రోత్సహిస్తున్న ముఠాలు యువతను తప్పుదారి పట్టిస్తున్నాయని హెచ్చరించారు. ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అనుమానాస్పద ఆన్‌లైన్ లావాదేవీలను గమనించాలని సూచించారు. యువత కూడా సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశకు లోనుకాకుండా, తమ భవిష్యత్తుపై దృష్టి సారించాలని అన్నారు.సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, అక్రమ బెట్టింగ్‌కు వ్యతిరేకంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# ధర నిర్ణయం లేకుండా భూసేకరణ తగదు

**ప్రతి రైతు కుటుంబానికి ఉద్యోగం కేటాయించాలి**

**గ్రామ అభివృద్ధికి 20 ఎకరాలు కేటాయించాలి**

**కొండాపూర్ ప్రజా జ్యోతిః**
రైతులకు ధర నిర్ణయం లేకుండానే సెండ్ భూమిని సర్వే చేసి




భూసేకరణ చేయడం అన్యాయమని మునిదేవుని పల్లి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఆర్డిఓ రాజేందర్ కు భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని వినతిని అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మునిదేవునిపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 92 లో 294, 17 ఎకరాల అసైన్డ్ భూమిని పరిశ్రమల ఏర్పాటుకు సర్వే చేసి భూ సేకరణ చేపట్టారు. కానీ రైతులకు ఎకరా ధర ఎంత అని కేటాయించకుండా ప్రభుత్వము 2/638/2025 జీవోను విడుదల చేసింది. తాత ముత్తాతల నాటి నుంచి సాగు చేస్తున్న రైతులు భూమినికి పరిహారంపై స్పష్టత లేకపోవడంపై జీవన జీవనాధారాన్ని కోల్పోతామన్నఆందోళన చెందుతున్నారు. ప్రతి రైతు కుటుంబానికి పర్మనెంట్ ఉద్యోగం, 200 గజాల ప్లాటు ఇవ్వాలని కోరారు. అలాగే గ్రామ అవసరాలకు, అభివృద్ధికి, నూతన భవనాలకు 20 ఎకరాలను కేటాయించాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ వినతిలో మాజీ ఎంపీపీ యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ మల్లారెడ్డి, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు ఖేడ్ మున్సిపల్ బడ్జెట్ సమావేశం



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మార్చి 30:**2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్‌తో పాటు 2025-26 ఆర్థిక సంవత్సరపు సవరించిన బడ్జెట్ అంచనాలను ఆమోదించేందుకు నారాయణఖేడ్ పురపాలక సంఘ కార్యాలయంలో కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ జె. జగ్జీవన్ తెలిపారు. సోమవారం ఆయన ప్రకటనలో ప్రకటనలో పేర్కొంటూ..కౌన్సిల్ సమావేశం మంగళవారం ఉదయం 10:30 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలు, వ్యయాలు, ఆదాయ వనరులపై చర్చించి బడ్జెట్‌ను ఆమోదించనున్నట్లు తెలిపారు.

# చేసిన పనులకు బిల్లులు అడుగుతే అరెస్టులా

**-మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టును ఖండించిన బిఆర్ఎస్ నాయకులు**

**-పెండింగ్ బిల్లులు విడుదల చేయకపోతే ఉద్యమం తప్పదు**

**-అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు**

**అందోలు, మార్చి30, (ప్రజాజ్యోతి):**బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ ల అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా సర్పంచులను ముందస్తు అరెస్టు చేయడాన్ని బిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. చేసిన పనులకు బిల్లులు అడిగితే అరెస్టులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి ప్రతీకగా అభివర్ణించారు. వట్పల్లి మండలంలోని వివిధ గ్రామాల నుండి అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన మాజీ సర్పంచులను సోమవారం స్థానిక పోలీసులు నిర్బంధించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు వరము చైర్మన్ వీరారెడ్డి, వట్టిపల్లి మండల ఉపాధ్యక్షులు ప్రభాకర్ లు మాట్లాడుతూ.. పోలీసుల చర్యను తప్పుబట్టారు. గత ప్రభుత్వంలో జరిగిన పనులకు పెండింగ్ బిల్లులను విడుదల చేయాల్సిన ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ సర్పంచుల పదవిని అపహాస్యం చేస్తుందని విమర్శించారు. బిల్లులు సకాలంలో వస్తాయనే ఉద్దేశంతో గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా సొంత నిధులతో సర్పంచ్ లు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేశారని తెలిపారు.సర్పంచ్ బాధ్యత లను అపహాస్యం చేస్తూ గతంలో జరిగిన అభివృద్ధి పనులకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు చెల్లించక పోవడాన్ని ప్రస్తుత సర్పంచులు పార్టీలకు అతీతంగా ముక్తకంఠంతో ఖండించాలన్నారు. పరిపాలన చేతకాక రేవంత్ ప్రభుత్వం చేస్తున్న ఈ పిరికిపంద చర్య హేయనీయం అన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా సర్పంచులు ఇబ్బందులు ఎదుర్కొనే ఆనవాయితీకి కాంగ్రెస్ ప్రభుత్వం బీజం పోస్తోందని ఆరోపించారు.**అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు** :తీవ్ర అణిచివేతకు గురి అయినప్పుడు సమాజంలో ఉద్యమాలు మొదలవుతాయని అందులో తెలంగాణ సమాజం ఎంతో చైతన్యవంతమైందన్నారు. పెండింగ్ బిల్లులను చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే వైఖరిని అవలంబిస్తే సమీప భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమం లేవదీస్తామని బిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. పరిపాలన చేతకాకపోతే గద్దె దిగిపోవాలని అన్నారు. రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ సమాజం విసిగిపోయిందని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో వరము చైర్మన్ వీరారెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు ప్రభాకర్, మాజీ సర్పంచ్ లు మల్లేశం సాయిపేట, బుద్ధి రెడ్డి వట్టిపల్లి, సంతోషం మర్వెల్లి, దిప్లా నాయక్ మంచిర్యాల్ తండా, ఖాయం పాషాలు పాల్గొన్నారు.




# రాయికోడ్ మండలంలో మోస్తరు వర్షం



**రాయికోడ్ మార్చి 30 (ప్రజా జ్యోతి):**
రాయికోడ్ మండలంలోని ఇటికేపల్లి,నాగ్వర్, జంబిగి,పిప్పడ్ పల్లి తదితర గ్రామాల్లో సోమవారం ఆకస్మికంగా గాలి దుమారంతో కూడిన మోస్తరు వర్షం కురిసింది. ఈ వర్షానికి తోడు వచ్చిన బలమైన ఈదురుగాలులతో పలు గ్రామాల్లో పంటలకు నష్టం వాటిల్లింది.ప్రధానంగా జొన్న పంటలు నేలకూలగా, కూరగాయల సాగు దెబ్బతింది. అలాగే మామిడి తోటల్లో కాయలు రాలిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొద్ది రోజులుగా మంచి పరిస్థితిలో ఉన్న పంటలు ఒక్కసారిగా దెబ్బతినడంతో రైతులు నష్టపోయామని వాపోతున్నారు.ప్రభుత్వం వెంటనే నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కల్హే ర్ లో (హెజ్ పివి) వ్యాక్సిన్ శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ కోడి గంగారాం

**కల్హే ర్. 30.మార్చి. టప్రజా జ్యోతి :**
డాక్టర్ జేభా.పర్యవేక్షణలో ఆడపిల్లలకు వ్యాక్సినేషన్ నిర్వహణ. శిబిరానికి స్థానిక పాఠశాలకు చెందిన బాలికలను మరియు స్థానిక గ్రామంలో పలు గ్రామాల నుంచి పాటలకు చెందిన బాలికలకు హెచ్పిపి హెచ్ పి వి వ్యాక్సిజన్ ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి స్థానిక కల్హే ర్ మండల సర్పంచ్ కోడి గంగారం ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ వ్యాధులపై ప్రజలకు అవగాహన కలిగించాలని ఎలాంటి మహమ్మరైన క్యాన్సర్ వ్యాధిని అరికట్టాలంటే కచ్చితంగా టీకాలను తీసుకొని సమాజ సేవ చేయడానికి ముందు ఉండాలి అని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెరుమాళ్ళ మహేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ ఉంచి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహాయ సహకారాలను వారు అందిస్తున్న ఇలాంటి కార్యక్రమాలలో ముందుండి ప్రతి ఒక్కరికి ఆరోగ్యం. పై వారికీ చైతన్యవంతులు చేయాలని. తెలపడం జరిగింది. డాక్టర్. జేబా మాట్లాడుతూ వ్యాక్సిన్ పై ఉన్న అపోహలను పెట్టుకోవద్దని ఎలాంటి దుష్ఫలితాలు ఉండవని తెలిపారు ఆమె మాట్లాడుతూ వ్యాక్సిన్ యొక్క అవగాహన దాని యొక్క ఫలితాలు హెచ్పిపి వ్యాక్సిన్ యొక్క లాభాలు వాటి యొక్క ఆవశ్యతకు గురించి తెలుపుతూ వ్యాక్సినియొక్క ఆవశ్యకతపై ఉన్న అపోలో తొలగించడానికి వివరించారు. స్త్రీ ల గర్భాశయ క్యాన్సర్ వంటి హెజ్. పి. వి వైరస్ వల్ల వచ్చే వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది.



**హెజ్. పి. వి అంటే ఏమిటిః**
హెజ్. పి. వి.(హ్యూమన్ పాపిల్లోమావైరస్) వైరస్‌ల సమూహం, ఇది లైంగిక సంబంధం ద్వారా వ్యాపిస్తుంది.ఇందులోహెజ్.పీ .వీ.16,18 రకాలు గర్భాశయ క్యాన్సర్‌కు ప్రధాన కారణాలు.ఇది గర్భాశయం, యోని, జననేంద్రియ మొటిమలకు దారితీస్తుంది.

**వ్యాక్సిన్ ఎలా పనిచేస్తుందిః**
వ్యాక్సిన్ శరీరంలో హెజ్. పి. వి.వైరస్‌ను గుర్తించే యాంటీబాడీలను తయారు చేస్తుంది.ఇది వైరస్ ఇన్ఫెక్షన్‌ను 90-100% వరకు నిరోధిస్తుంది.రక్షణ దీర్ఘకాలికంగా (పదేళ్ల తర్వాత కూడా) ఉంటుంది.

**ఎవరికి, ఎప్పుడు ఇవ్వాలిః**
9-14 ఏళ్ల బాలికలకు 2 డోసులు (మొదటి డోస్ తర్వాత 6-12 నెలలకు).15 ఏళ్ల పైన 3 డోసులు: 0, 1, 6 నెలల వ్యవధి.అబ్బాయిలు, పురుషులకు కూడా (9-26 ఏళ్ల వరకు) సిఫారసు, పురుషాంగ క్యాన్సర్ నివారణకు.ధర, అందుబాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితం (ఇటీవల దేశవ్యాప్తంగా ప్రారంభం).ప్రైవేట్‌లో ఆసుపత్రులు కూడా అందుబాటులో వాటికి అనుకూలంగా ఉన్న ధరలలో హెజ్. పి. వి.వ్యాక్సిన్ అమ్ముచున్నారు రూ.2,000-10,000 డోస్‌కు.గర్దాజిల్ , సర్వారి?స్,9-వాలెంట్ వంటి రకాలు అందుబాటులో.

**దుష్ప్రభావాలు, భద్రతః**
సురక్షితం, కొద్దిగా జ్వరం, ఇంజెక్షన్ స్థలంలో నొప్పి మాత్రమే.గర్భవతులు మినహా ఎవరైనా తీసుకోవచ్చు.వ్యాక్సిన్ తర్వాత కూడా పాప్ స్మియర్ టెస్టులు కొనసాగిం (హెజ్.పీ.వీ) వ్యాక్సిన్ సాధారణంగా సురక్షితమైనది,తేలికపాటి దుష్ప్రభావాలు మాత్రమే కలిగిస్తుంది.

**సాధారణ దుష్ప్రభావాలుః**
ఇంజెక్షన్ చేసిన చోట నొప్పి, ఎరుపు, వాపు ఎక్కువగా కనిపిస్తాయి; ఇవి 1-2 రోజుల్లో తగ్గిపోతాయి.తలనొప్పి, జ్వరం, అలసట, వాంతులు, మైకలు నొప్పి వంటివి కూడా సాధారణం స్వల్పకాలికం.ఈ లక్షణాలకు పారాసెటమాల్ లేదా మంచు పై అరుపు పెట్టడం సహాయపడుతుంది.

**అరుదైన దుష్ప్రభావాలుః**తీవ్రమైన అలెర్జీలు (దద్దుర్లు, శ్వాస ఇబ్బంది) చాలా అరుదు; ఇంజెక్షన్ తర్వాత 15-30 నిమిషాలు **పర్యవేక్షణ అవసరంః**
గిల్లెన్-బారే సిండ్రోమ్ (జీబీస్ ) వంటివి నివేదించబడినా, వ్యాక్సిన్‌తో సంబంధం లేదని అధ్యయనాలు చెబుతున్నాయి. దీర్ఘకాలిక దుష్ప్రభావాలు (పునరుత్పాదక సమస్యలు) లేవని ఆధారాలు నిర్ధారించాయి.**జాగ్రత్తలుః**ఇంజెక్షన్ తర్వాత 48 గంటలకు మించి జ్వరం లేదా తీవ్ర నొప్పి ఉంటే వైద్యుడిని సంప్రదించండి.గర్భవతులు వేయించుకోకూడదు; మిగతా వారి(హెజ్ .పీ.వీ )వ్యాక్సిన్ తీవ్ర సైడ్ ఎఫెక్ట్స్ అరుదైనవి, కానీ వాటి లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

**తీవ్ర అలెర్జీ లక్షణాలుః**
దద్దుర్లు, ముఖం/గొంతు వాపు, శ్వాస ఇబ్బంది, వేగవంతమైన హృదయ స్పందన కనిపిస్తే తక్షణ వైద్య సహాయం తీసుకోండి.ఇంజెక్షన్ తర్వాత 15-30 నిమిషాల్లోగా ఇలా జరిగితే క్లినిక్‌లోనే పర్యవేక్షణ చేయించుకోవాలి.

**దీర్ఘకాలిక లేదా తీవ్ర లక్షణాలుః**
48 గంటలకు మించి అధిక జ్వరం, ఇంజెక్షన్ చోట తీవ్ర వాపు/ఎరుపు/నొప్పి ఉంటే వైద్యుడిని చూడండి.కండరాల బలహీనత, పక్షవాతం వంటి జీబీస్ లక్షణాలు (అరుదు) కనిపించినా వెంటనే చెకప్ అవసరం.

**ఇతర సలహాలుః**నిరంతర దుష్ప్రభావాలు లేదా మూర్ఛపోవడం జరిగితే వైద్య సంరక్షణ తీసుకోండి.సాధారణ దుష్ప్రభావాలు (నొప్పి, తక్కువ జ్వరం) స్వల్పకాలికమే, కానీ సందేహం వద్ద వైద్యుడి సలహా తీసుకోండి. సురక్షితం సరే ఉండండి సమాజంపై పూర్తి అవగాహన కలిగి ప్రతి ఒక్కరికి సేవ సద్భావనం ప్రతి ఒక్క ఆరోగ్యం పై కలసి కొద్దిగా పోరాటం చేయాలంటే అందరి సహాయ సహకారాలు కచ్చితంగా ఉండాలి. డాక్టర్ అనిల్ రెడ్డి. పవన్.సంధ్యారాణి. సౌమ్య. సూపర్వైజర్ చిలుక మాణిక్యం. ఏఎన్ఎం బాలమణి మరియు రాములు. స్టాఫ్ నర్స్ సహాయ సిబ్బంది పారామెడికల్ ఫార్మసిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ బండారి సంతోషమ్మఅధ్యర్యంలో బీబీ పేట్ .పంచాయతీ పాలకవర్గ సమావేశం

**పంచాయతీ కార్యదర్శి రంగయ్య**



**కల్హే ర్. 30.మార్చి. శిప్రజా జ్యోతి :**
సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైనకల్హేర్ మండలం లోని బీబీపేట్ గ్రామ పంచాయతీ పాలకవర్గ సమావేశం సోమవారం సర్పంచ్ బండారి సంతోషమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సమావేశంలో గ్రామంలోని సమస్యలను గురించి వార్డు సభ్యులతో చర్చించారు. వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూసేవిధంగా ప్రణాళిక వేయాలని నిర్ణయించారు. అలాగే పశువులకు తాగునీటి సౌకర్యం కలిగించాలని వాటి కొరకు గ్రామ శివారు ఉన్న బోరు బావుల యజమానులకు వేసవికాలంలో పశువులకు తాగునీటి సౌకర్యం కలిగించేటట్టు చర్చించడం జరుగుతుందని. గ్రామంలో నీటి కొరత లేకుండా చూడడం జరుగుతుందని.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రంగయ్య, ఉప సర్పంచ్ లక్ష్మీ, వార్డు సభ్యులు అనిల్ రెడ్డి, చంద్రశేఖర్, అశోక్, స్రవంతి, సుశీల, పీరుగొండ. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మల్లన్న స్వామి కళ్యాణోత్సవం. ఖానాపూర్( కే ) నిర్వహించడం జరిగింది

**గుడి పూజారి మల్లన్న స్వామి**

**కల్హ్ ర్. 30. మార్చి. ట్రప్రజా జ్యోతిః**
సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మండలం లోని ఖానాపూర్ (కె)లో మల్లన్న స్వామి, మేడాలమ్మ, కేతమ్మల కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా భక్తిశ్రద్ధలతో మల్లన్న స్వామిని కొలవాలని ఎల్లప్పుడు మల్లన్న స్వామి ఆశీర్వాదంలో ప్రత్యేక ఉండాలని. ప్రతి ఒక్కరికి చల్లని దీవెనలు ప్రసాదించాలని ఆయన కోరారు ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలని తెలిపారు. భక్తులందరికీ మల్లన్న స్వామి కృపాకటాక్షాలు మెండుగా ఉండాలని గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. యువ నాయకులు రోషన్ రెడ్డి, గోపాల్



రెడ్డి. మల్లయ్య దేవయ్య బీరయ్య. కళ్యాణోత్సవానికి స్థానిక గ్రామ ప్రజలు మరియు పరుగు గ్రామానికి చెందిన ప్రజలు వచ్చి మల్లన్న స్వామి దర్శనం చేసుకున్నారు .

# కార్మిక పోరాటాలను అణచేయడం సరైనది కాదు

- అరెస్టులు అణచివేతలతో పోరాటాలు ఆగవు
- ఆశాల చలో హైదరాబాద్ లో ప్రభుత్వ అత్యుత్సాహం సరైంది కాదు
- ప్రభుత్వ వైఖరి నిరసనగా సిఐటీయూ-భారీ నిరసన ప్రదర్శన డా.బిఆర్ అంబేద్కర్ గ్రహానికి వినతి




**జహీరాబాద్, మార్చి 30(ప్రజా జ్యోతి న్యూస్)ః**
రాష్ట్రంలో అనేక రంగాల కార్మికులు తమ హక్కుల కోసం కనీస వేతనాల కోసం సమస్యల పరిష్కారానికి ఆందోళన పోరాటాలు చేస్తున్న సందర్భంగా ప్రత్యేకించి అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా చలో హైదరాబాద్ నిర్వహిస్తున్న కార్మికులను అణిచివేస్తూ అరెస్టు చేస్తూ పెద్ద ఎత్తున నిర్బంధానికి ప్రయోగించడం సరైన పద్ధతి కాదని ప్రభుత్వం తాను ఎన్నికల ముందు ఇచ్చిన హామీలనే అమలు చేయాలని కార్మికులు కోరుతున్నారని వాటిని చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్, ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు శశికళ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 28వ తేదీన జరిగిన ఆశా కార్మికుల చలో హైదరాబాద్ సందర్భంగా కార్మికులను ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం నివసిస్తూ సోమవారం సిఐటియూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జహీరాబాద్ లో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించి డాక్టర్.బీఆర్ అంబేద్కర్ విగ్రహా నికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చి కార్మిక వర్గ ఐక్యతను చీల్చడానికి కార్మికుల సమస్యలు పరిష్క రించకుండా సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న కార్మికులను అరెస్టు చేస్తూ భయభ్రాంతులకు గురిచేయడం సరైనది కాదని తక్షణమే కనీస వేతనం అమలు చేయాలని కార్మికులకు ఇచ్చిన హామీలను 18,000 కనీస వేతన హామీని తక్షణమే నిలుపుకోవాలని అలా కాకుండా పోరాడే వర్కర్లను అణచేయడం సరైనది కాదని, దీంతో పోరాటాలు మరింత ఉధృతం అవుతాయి పోరాటాలు ఆగవని తక్షణమే సమస్యలు పరిష్కరించి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు నందమ్మ, శశిరేఖ శ్యామల కవిత శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.




# నియోజకవర్గం కోసం పోరాటం చేద్దాం

- స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి కొనసాగిన పేట నియోజకవర్గం
- కెసిఆర్ మోసం తోని నియోజకవర్గం మాయం -డి లిమిటేషన్లో మళ్లీ నియోజకవర్గం తెచ్చుకుందాం
- మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు ద్వారా ముఖ్యమంత్రి కి వినతి పత్రం

రామాయంపేట మున్సిపాలిటీ రామాయంపేట మున్సిపా లు చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు మార్చి 30 రామాయంపేట నియోజకవర్గం కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నుండి ర్యాలీ బయలుదేరి తాసిల్దార్ ఆఫీస్ వరకు వచ్చి రామాయంపేట నియోజకవర్గం ఏర్పాటు చేయాలని తహసిల్దార్ రజిని కుమార్ కి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ గజవాడ లావణ్య



నాగరాజ్ వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత గణేష్ కౌన్సిలర్లు పుట్టి సందీప్ దేవుని రంజిత్ దాకి శ్యామల స్వామి బైరం స్వప్న కుమార్ గాజ వాద నాగరాజు గుగులోత్ రవి నాయక్ రామాయంపేట ఉమ్మడి మండలం కాంగ్రెస్ నాయకులు సరప్. యాదగిరి బండారి మహేందర్ రెడ్డిచింతల స్వామిదేవే. యాదగిరి చింతల యాదగిరి నిజాంపేట మండలం నాయకులు వెంకటేష్ గౌడ్ అమర్ సేన రెడ్డి. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మ పరిరక్షకులు అవధూత గిరి

**- మాధవానంద సరస్వతి**

**- దత్తగిరి ఆశ్రమంలో ప్రత్యేక పూజలు**



**జహీరాబాద్, మార్చి 30(ప్రజా జ్యోతి న్యూస్)ః**
సనాతన ధర్మ పరిరక్షణ, విశ్వ మానవ ధర్మ ప్రచారం, పేదలకు వైదిక విద్య అందించడం, ప్రభుత్వ వైద్యశాలకు ఉచితంగా కోట్లు విలువచేసే భూదానం, గోసేవ, నిత్యం ఆధ్యాత్మిక చింతనతో కార్యక్రమాలు నిర్వహిస్తూ సేవాభావంతో ముందుకు సాగుతున్న బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్ అభినంద నీయులని రంగంపేట (బసవ కళ్యాణ్) పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి పేర్కొన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్‌లోని శ్రీ దత్త క్షేత్రాన్ని ఆయన సందర్శించారు. వారికి ముందుగా ఆలయ రాజు గోపురం వద్ద శ్రీపాద స్వామి వైదిక పాఠశాల విద్యార్థుల బృందం వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జ్యోతిర్లింగాలు, దత్తాత్రేయ స్వామి, ఆది శంకరాచార్యుల అద్దాల మండపం, పంచ వృక్షాలు, గోమందిరం తదితర మందిరాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్‌ను శ్రీ మాధవానంద సరస్వతి పూలమాలశాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, ఆనందగిరి మాత, నందిని గిరి, భక్తులు పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాల కోసం గడువును పొడిగించండి

**-13వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ శివశేఖర్**

అందోలు జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఇళ్ల స్థలాల కోసం గడువును పొడిగించాలని జోగిపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్ పట్లూరి శివశేఖర్ అందోల్ తహసిల్దార్ ని పత్రికా ముఖంగా కోరారు. ఈనెల 20 నుండి 31 వరకు అర్హులైన నిరుపేదలు ఇండ్ల స్థలాల కోసం కోరగా ఆ గడువు నేటితో ముగియనుంది. ఈ సందర్భంగా 13వ వార్డు కౌన్సిలర్ పట్లూరి శివశంకర్ ఎమ్మార్వో గారికి పత్రికా ముఖంగా తమ వినతిని తెలియజేశారు. కేవలం పది రోజుల దరఖాస్తు గడువు సరిపోదని పైపెచ్చు పండుగలతో పాటు పట్టణంలో ప్రఖ్యాతిగాంచిన జోగినాథ జాతర కూడా జరుగుతుండటంతో ప్రజలు ఆయా పనుల్లో తీరిక లేకుండా ఉన్న విషయాన్ని ఎమ్మార్వో పరిగణలోకి తీసుకొని ఇండ్ల స్థలాల కోసం దరఖాస్తు గడువును పొడిగించాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు. దీనికి తోడు అర్హులైన నిరుపేదలు సంబంధిత ధ్రువపత్రాల కోసం కార్యాలయాల చుట్టూ తిరగవలసి వస్తుందని, ప్రజల అవసరాల దృష్ట్యా గడువును మరో 20 రోజులు పొడిగించాలని కోరారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ డబుల్ బెడ్ రూమ్ ల విషయంలో నెల రోజులు గడువును ఇచ్చి పారదర్శకంగా నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుతం నిరుపేదలైన వారికి లబ్ధి చేకూరేలా దరఖాస్తు గడువును పొడిగించి ఇళ్ల స్థలాల మంజూరు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని వారు కోరారు.



## అక్రమ బెట్టింగ్ మాఫియా బిగుసుకుంటున్న పట్టు

**- యువతపై తీవ్ర ప్రభావం-ఐపీఎల్ బెట్టింగ్‌పై ఉక్కుపాదం**

**- చర్యలు తప్పవు కంగ్టి సిఐ వెంకట్ రెడ్డి**

నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మార్చి 30:నేటి డిజిటల్ యుగంలో అక్రమ ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యవహారం రోజురోజుకూ విస్తరిస్తోంది. క్రికెట్ మ్యాచ్‌లు, క్యాసినో గేమ్స్ పేరుతో యువతను ఆకర్షిస్తూ భారీగా డబ్బులు దోచుకుంటున్న ముఠాలు తమ పట్టు బిగుస్తున్నాయి. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో చాలా మంది యువకులు ఈ బెట్టింగ్ వ్యసనానికి గురవుతున్నారు.ఇటీవల ప్రాంతంలో పోలీసులు నిర్వహించిన దాడుల్లో పలు బెట్టింగ్ రాకెట్లు వెలుగులోకి వచ్చాయి.




మొబైల్ యాప్‌లు, టెలిగ్రామ్ గ్రూప్‌ల ద్వారా బెట్టింగ్ నిర్వహిస్తూ లక్షల రూపాయల లావాదేవీలు జరిపినట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంలో కొంతమంది మధ్యవర్తులు, స్థానికంగా ఉన్న వ్యక్తులు కూడా పాలుపంచుకున్నట్లు తెలుస్తోంది.బెట్టింగ్ కారణంగా అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో పడుతున్నాయి. అప్పుల భారంతో కొందరు యువకులు తీవ్ర నిర్ణయాలకు కూడా వెళ్తున్నారని సామాజిక వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అనుమానాస్పద యాప్‌లు, లావాదేవీలపై అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. పోలీసులు ఈ అక్రమ బెట్టింగ్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. ఇటువంటి కార్యకలాపాల్లో పాల్గొన్నవారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజలు కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు.ఐపీఎల్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో అక్రమ బెట్టింగ్ కార్యకలాపాలు పెరుగుతున్నాయి. క్రికెట్ మ్యాచ్‌లపై ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రూపాల్లో బెట్టింగ్ నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ముఖ్యంగా మొబైల్ యాప్‌లు, వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూప్‌ల ద్వారా యువతను ఆకర్షిస్తూ అక్రమ లావాదేవీలు జరుపుతున్న ముఠాలు యాక్టివ్‌గా ఉన్నాయని చెప్పారు. బెట్టింగ్‌లో పాల్గొనే వారు, నిర్వహించే వారు ఇద్దరూ చట్టపరమైన నేరస్తులేనని పేర్కొన్నారు. ఐపీఎల్ మ్యాచ్‌ల పేరుతో డబ్బులు పెట్టే వారు కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై నిఘా ఉంచాలని, అనుమానాస్పద యాప్‌లు, లావాదేవీలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. అక్రమ బెట్టింగ్‌కు దూరంగా ఉండండి మీ భవిష్యత్తును కాపాడుకోండి అన్నారు. కంగ్టి సిఐ వెంకట్ రెడ్డి

## కొత్తపేటలో మహిళా సమాఖ్య భవనానికి భూమిపూజ

**-- గ్రామాభివృద్ధికి మరో ముందడుగు**

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 30:**

శివ్వంపేట మండలం కొత్తపేట గ్రామంలో మహిళల సాధికారతకు దోహదపడే విధంగా నూతన మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మహిళా సమాఖ్య భవన నిర్మాణం కోసం భూమిని దానం చేసిన మాజీ వైస్ ఎంపీపీ



రమాకాంత్ రెడ్డికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ భవనం నిర్మాణం ద్వారా గ్రామంలోని మహిళలకు సమావేశాలు,శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుకూల వేదిక లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాములు, ఉప సర్పంచ్ శేఖర్ గౌడ్,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు,మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.గ్రామ అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు.

## రాక్ వూల్ (సెయింట్ గోబెన్) లో సిఐటియు గెలుపుతో మెరుగైన వేతన ఒప్పందం, సౌకర్యాల సాధన

**- సిఐటియుకు ఓటు వేయండి, కార్మిక సంక్షేమం పట్ల సిఐటియు నిబద్ధత ఎనలేనిది**

**- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లి కార్జున్**

**- ఇచ్చిన హామీలను, మెరుగైన వేతన ఒప్పందానికి సీఐటీయూ కట్టుబడి ఉంటుంది**

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు యూనియన్ అధ్యక్షులు బీరం మల్లేశం**

**జహీరాబాద్, మార్చి 30(ప్రజా జ్యోతి న్యూస్):** కవేలిలోని రాక్ వూల్ (సెయింట్ గోబెన్) పరిశ్రమలో జరుగుతున్న కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో సిఐటియును భారీ మెజారిటీతో గెలిపించడం ద్వారా కార్మికులకు మంచి వేతన ఒప్పందం మెరుగైన సౌకర్యాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని భారీ మెజార్టీతో సిఐటియు ను గెలిపించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. మల్లి కార్జున్ పిలుపునిచ్చారు. ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన సిఐటియు గేట్ మీటింగ్లో ముఖ్య అతిథిగా మల్లికార్జున్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమానికి తూట్లు పొడుస్తూ కార్మిక వ్యతిరేక నిర్ణయాలు చేస్తూ లేబర్ కోడ్స్ ను తీసుకువచ్చి కార్మిక చట్టాలను రద్దు చేశారని కార్మికులను బానిసలుగా మార్చేందుకు కుట్ర చేస్తున్నారని ఇలాంటి సమయంలో సిఐటియును గెలిపించడం ద్వారా రాకుల్ పరిశ్రమలో మెరుగైన వేతన ఒప్పందం సౌకర్యాలు సాధించేందుకు ఉపయోగ పడుతుందని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు యూనియన్ అధ్యక్షులు బీరం మల్లేశం మాట్లాడుతూ ఎన్నికల్లో సిఐటియు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని, బ్రహ్మాండమైన మంచి వేతన ఒప్పందంతో పాటు




అనేక రకాల సౌకర్యాలు సాధించేందుకు తమ వంతు కృషి చేస్తామని కార్మికులు భారీ ఎత్తున సిఐటియు చుక్క గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జహీరాబాద్ క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బి నారాయణ వివిధ యూనియన్ల సిఐటియు నాయకులు నరేష్ మహేశ్వర్ నరసయ్య సందీప్ రెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

## చట్ట పరమైన అంశాలలో పోలీస్ ల పాత్ర కీలకం

**-డి ఎస్పీ ప్రసన్న కుమార్ -యూనిసేఫ్ ప్రతినిధి దేవిడ్ రాజ్**



**మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 30 :**

మెదక్ జిల్లా మహిళ మరియు శిశు సంక్షేమ శాఖ మరియు ప్లాన్ ఇండియా ఆర్గనైజేషన్ సంయుక్తంగా బాలల చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమం మెదక్ పట్టణంలో వినాయక గార్డెన్స్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించగా కార్యక్రమానికి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్స్ నుంచి చైల్డ్ వెల్ఫేర్ పోలీస్ ఆఫీసర్స్ షీ టీం భరోసా మిషన్ వాత్సల్య సిబ్బంది హాజరుఈ కార్యక్రమంలో బాలలకు సంబంధించిన చట్టపరమైన అంశాలలో పోలీసుల యొక్క పాత్ర మరియు బాలలకు సంబంధించిన చట్టాలను గురించి వివరంగా యూనిసెఫ్ నుండి విచేసినా ప్రతినిధి దేవిడ్ రాజ్ క్లుప్తంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి హేమ భార్గవి ,మెదక్ డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్ ,సిడబ్ల్యూసి మెంబర్ ఉప్పలయ్య, ప్లాన్ ఇండియా సీనియర్ టెక్నికల్ అడ్వైజర్ మానబ్ దా , ప్లాన్ ఇండియా సీనియర్ టెక్నికల్ లీడ్ సుధీర్ కుమార్ రాయ్ మరియు సార్థక ప్రాజెక్టు టీం సభ్యులు పాల్గొన్నారు.



## ప్రపంచం మెచ్చిన నేతకు నర్సాపూర్ నీరాజనం

**- ఇంధన ధరల తగ్గింపుపై హర్షాతిరేకాలు-మోదీ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం**

**- నర్సాపూర్‌లో భాజపా శ్రేణుల సంబరాలు**

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):**

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్న తరుణంలో.. సామాన్యులపై భారం పడకుండా పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని భారీగా తగ్గించిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై నర్సాపూర్‌లో హర్షం వ్యక్తమైంది. భారత ప్రధాని, ప్రపంచ శాంతిదూత నరేంద్ర మోదీ చిత్రపటానికి శనివారం పట్టణ కేంద్రంలో భాజపా నాయకులు ఘనంగా పాలాభిషేకం చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్, మాట్లాడుతూ.. దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేస్తూనే, సామాన్య ప్రజల సంక్షేమం కోసం మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న



నిర్ణయాలు అభినందనీయమన్నారు. అంతర్జాతీయంగా ఇంధన ధరలు ప్రభావితం చేస్తున్నా, పన్నులు తగ్గించి ఊరటనివ్వడం మోదీ గారికే సాధ్యమని కొనియాడారు. మున్సిపల్ కౌన్సిలర్ శ్రీకాంత్, నాయకులు నిరంజన్ దాసు, పట్టణ అధ్యక్షులు చంద్రయ్య, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు శంకర్, జిల్లా కార్యదర్శి బాలరాజు, అలాగే పట్టణ ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి, సంఘసాని రాజు, మాజీ కౌన్సిలర్ యాదగిరి, బూత్ అధ్యక్షులు దుర్గ ప్రసాద్, భాజపా నాయకులు తదితరులు పాల్గొని నినాదాలు చేశారు.

# భూముల సరిహద్దుల స్పష్టత కోసం అధికారుల కీలక చర్యలు

## సర్పంచ్ ఆంజనేయులు గౌడ్

**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చ్ 30:**
తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో భూముల రీ-సర్వే కార్యక్రమానికి నేడు శ్రీకారం చుట్టారు. మల్కాపూర్, వెంకటాయపల్లి, నర్సంపల్లి గ్రామాల శివారుల నుంచి సర్వే పనులను అధికారులు ప్రారంభించారు.గ్రామాల సరిహద్దుల నిర్ధారణ సమయంలో రైతులు తప్పనిసరిగా హాజరై సహకరించాలని సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వే లక్ష్మి సుజాత, సర్వేయర్ నర్సింగరావు, సర్పంచ్ హరీష్ గౌడ్, ఉప సర్పంచ్ స్వామి



తదితరులు, రైతులు పాల్గొన్నారు.

# శివ్వంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరం కి మంచి స్పందన

## - 285 మందికి చికిత్స,78 మందికి రిఫరల్

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 30:**
శివ్వంపేట మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి నివేదికలో భాగంగా సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్పెషాలిటీ వైద్య శిబిరం స్థానిక సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్లు ప్రారంభించారు.ఈ శిబిరంలో జనరల్ ఫిజీషియన్ ద్వారా 73 మందికి,చిన్నపిల్లల వైద్యులు 30 మందికి,గైనకాలజిస్ట్ 65 మందికి, ఎముకల వైద్య నిపుణులు 22 మందికి చికిత్స అందించారు. మొత్తం 285 మందికి వైద్య సేవలు అందించబడినట్లు తెలిపారు.ఇందులో వ్యాధి తీవ్రత



ఎక్కువగా ఉన్న 78 మందిని పై స్థాయి ఆసుపత్రులకు రిఫర్ చేశారు.ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ వర్ష,డాక్టర్ వైష్ణవి,డాక్టర్ రవళి,డాక్టర్ క్రాంతి కిరణ్,డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు.ఈ వైద్య శిబిరం మండల వైద్యాధికారి డాక్టర్ సాయి సౌమ్య ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది.

# చిన్నారిపై లైంగిక దాడి కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

## కేసు విజయంలో కీలక పాత్ర - అధికారులకు ఎస్పీ ప్రశంసలు




**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చి 30 :**
మెదక్ జిల్లా తూప్రాన్ పరిధిలో చిన్నారిపై జరిగిన లైంగిక దాడి కేసులో నిందితుడికి కోర్టు కఠిన శిక్ష విధించింది. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు వివరాల ప్రకారం, ఆరు సంవత్సరాల బాలికపై దారుణానికి పాల్పడిన గణిత ఉపాధ్యాయుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1 లక్ష జరిమానా విధిస్తూ ఫాస్ట్ ట్రాక్ పోక్సో కోర్టు తీర్పు వెల్లడించింది.2023 డిసెంబర్‌లో ఈ ఘటనపై ఫిర్యాదు నమోదవగా, అప్పటి ఎస్ఐ శివానందం కేసు నమోదు చేశారు. అనంతరం డీఎస్పీ యాదగిరి రెడ్డి నేతృత్వంలో దర్యాప్తు జరిపి పక్కా సాక్ష్యాలను సేకరించి కోర్టులో చార్జ్‌షీట్ సమర్పించారు.విచారణ సమయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య బలమైన వాదనలు వినిపించగా, భరోసా లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ శ్వేత బాధితురాలికి మానసికంగా అండగా నిలిచి, సాక్ష్యాల సమర్పణలో సహకరించారు.సమగ్ర సాక్ష్యాలను పరిశీలించిన న్యాయమూర్తి ఆర్.ఎం. సుభావళి నిందితుడు కోకిల కోమల్ అనురూప అనలంకర్‌కు 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.1 లక్ష జరిమానా విధించారు. జరిమానా మొత్తాన్ని బాధిత బాలికకు పరిహారంగా అందించాలని కోర్టు ఆదేశించింది.ఈ కేసు దర్యాప్తులో ఎస్ఐ గంగారాజు, లైజనింగ్ అధికారి విఠల్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పనిచేసినట్లు ఎస్పీ తెలిపారు.మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో పోలీసులు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, ఇలాంటి ఘటనల్లో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఎస్పీ స్పష్టం చేశారు.

# మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి



**నర్సింహులపేట,మార్చి30(ప్రజా జ్యోతి ):**
మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఛలో అసెంబ్లీకి పిలుపునిచ్చిన నేపథ్యంలో సోమవారం నర్సింహులపేట పోలీసులు మాజీ సర్పంచ్ లు మందుల యాకయ్య,బోడపట్ల నర్సయ్య,దాసరోజు వెంకటేశ్వర్లు,బొబ్బ సోమిరెడ్డి,పులిచింతల కలమ్మలను ముందస్తు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో అమలు కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని రేవంత్ రెడ్డి గద్దెనెక్కి అన్ని వర్గాల వారిని మోసం చేశారని మండిపడ్డారు.గత ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా ప్రజా పనులను చేపట్టి నిర్మాణాలను పూర్తిచేసి గత మూడు సంవత్సరాలు అవుతున్నా ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీపై కక్ష కట్టి మాజీ సర్పంచుల బిల్లులు చెల్లించకుండా ఇబ్బందులను పెడుతుందని వాపోయారు.అప్పులు తెచ్చి పనులు చేశామని ఇలా ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదని దీనిపై రాష్ట్ర హైకోర్టుకు కూడా వెళ్తామని రాష్ట్ర మాజీ సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# ఎస్సీ కాలనీలో కొత్త బోరు మోటర్ ప్రారంభం

## - హర్షం వ్యక్తం చేసిన కాలనీవాసులు



**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 30:**
శివ్వంపేట మండల కేంద్రంలోని 11వ వార్డ్ ఎస్సీ కాలనీలో నూతన బోరు మోటర్‌ను సర్పంచ్ రాజుపేట వెంకటేశ్వర్ ప్రారంభించారు.కాలనీలో నీటి సమస్యను పరిష్కరించే దిశగా ఈ కార్యక్రమం చేపట్టడం గ్రామస్థులకు ఆనందాన్ని కలిగించింది.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇసుగారి మల్లేష్,వార్డు సభ్యులు రెడ్డిపల్లి అశోక్,పెద్దగోని శీను,కొడుకుంచి గణేష్, షేర్పల్లినరేష్,కొవ్వూరు యాదగిరి,దొడ్లఅశోక్,కుంటరాజు,చింతకిందబిక్షపతి,ప్రవీణ్,పోచయ్య, రమేష్,రెడ్డిపల్లి పోచం,కుంట భరత్,రాజు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ,ఎస్సీ కాలనీ దాహం తీర్చేందుకు సహకరించిన జడ్పిటిసి పబ్బా మహేష్ గుప్త కు,శివ్వంపేట పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

# నీటి విడుదలకు జీఓ ఇచ్చిన జాప్య మెందుకు

## -రైతుల క్షేమం విస్మరించిన కాంగ్రెస్

## -తుక్కాపూర్ సర్పంచ్ ఆంజనేయులు

**కొల్చారం (ప్రజాజ్యోతి ) మార్చి 29 :**రైతుల సంక్షేమాన్ని దృష్టిలో



ఉంచుకొని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సింగూర్ నుండి ఘనపూర్ ప్రాజెక్టుకు 0.35 టీఎంసీ నీటిని విడుదల చేయాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రస్తావించడంతో సంబంధిత సింగూర్ ప్రాజెక్ట్ అధికారులకు స్పష్టమైన జీవో నీటి విడుదల కోసం వచ్చినప్పటికీ, కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వం నీటి విడుదలను నిలిపివేయడం సమంజసం కాదని తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ ఆంజనేయులు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి పంటలు కోతకొచ్చే సమయంలో మంజీరా నదిలో నీరు అడుగంటి పోవడంతో పంట పొలాలు ఎండిపోయే దశలో ఉన్నాయని, ప్రభుత్వం స్పందించి నీటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# పీహెచ్‌సీలో బాలికలకు హెచ్‌పీవీ టీకా పంపిణీ ప్రారంభం

**మరిపెడ,మార్చి30(ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14-15 ఏళ్ల బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణకు సంబంధించిన హ్యూమన్ పాపిలోమా వైరస్ టీకా కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ.. ప్రైవేట్ ఆసుపత్రుల్లో వేల రూపాయలు ఖర్చయ్యే ఈ టీకాను ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.13 ఏళ్లు పూర్తయి 15 ఏళ్ల లోపు ఉన్న బాలికలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుండి రక్షణ కల్పించడంలో ఈ టీకా సుమారు 90 శాతం వరకు ప్రభావవంతంగా పనిచేస్తుందని చెప్పారు.మండలంలోని తల్లిదండ్రులు తమ ఆడపిల్లలకు తప్పనిసరిగా ఈ టీకా వేయించాలని,వారి ఆరోగ్య భద్రతకు ఇది కీలకమని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ పూజిత, పీహెచ్ఎన్‌వో మంగమ్మ, హెల్త్ సూపర్వైజర్లు ఆచార్యులు, లక్ష్మికుమారి,ఏఎన్ఎంలు సరళ,శ్రీదేవి, స్టాఫ్ నర్స్ పద్మ తదితరులు పాల్గొన్నారు.మండలంలోని అర్హులైన బాలికలు తమ సమీప ఆరోగ్య కేంద్రాలు, పీహెచ్‌సీలలోకి వెళ్లి ఉచితంగా హెచ్‌పీవీ టీకా వేయించుకోవాలని ఆరోగ్య శాఖ అధికారులు సూచించారు.